


# కరపత్రం

SINCE 2014

శనివారం డిసెంబర్ 20 2025 | సంపుటి : 2 | సంచిక : 76 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



## అమ్రాబాద్ వద్ద స్వాగతించిన
# కలెక్టర్,ఎస్పీలు

- ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు
- సరదాగా ముచ్చటించుకున్న సభ్యులు
- హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్
- ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా

**న్యూఢిల్లీ,డిసెంబర్19 :**
పార్లమెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చట్లతో సభ్యులంతా సందడిగా గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరపున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించారట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు.

మిగతాద్ది 2 లో



## ఆ ఐదు గ్రామాలను
# తెలంగాణలో కలపండి

- పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి
- చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వినతి
- ప్రసాద్ స్కీంలో భద్రాచలానికి 200 కోట్లు విడుదల చేయండి
- కేంద్రాన్ని కోరిక కవిత



**భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్ 19 :**
పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమం కోసం చేసిన ఖర్చులపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.




## ఆస్ట్రేలియాలో ఉగ్రదాడికి.. హైదరాబాద్‌కు సంబంధం లేదు

**హైదరాబాద్:**
ఇటీవల ఆస్ట్రేలియాలోని బోండీ బీచ్‌లో జరిగిన కాల్పుల ఘటనపై తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి స్పందించారు. కాల్పులకు పాల్పడిన సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడే అయినప్పటికే ఉగ్రఘటనతో హైదరాబాద్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు. 1998లో ఉపాధి కోసం ఆస్ట్రేలియా వెళ్లిన సాజిద్ అక్రమ్ ఆరు సార్లు భారతదేశానికి వచ్చాడన్నారు.



## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

- 9మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చ
- సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులపై పవన్ ఆరా

**అమరావతి,డిసెంబరు19 :**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. తమ పార్టీ ఎమ్మెల్యేలతో వన్ టూ వన్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాల్లో భాగంగా తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో వ్యక్తిగతంగా చర్చలు జరిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్‌తో వన్ టూ వన్ సమావేశం ప్రారంభమైంది. ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలపై పవన్ కల్యాణ్ సమీక్షించారు. అలాగే నియోజకవర్గాల్లో ఎదురవుతున్న సమస్యలు, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కార మార్గాలపై ఎమ్మెల్యేలతో సుదీర్ఘంగా చర్చించారు.

మిగతాద్ది 2 లో




## ఫోన్ ట్యాపింగ్ కేసు

### - ప్రభాకర్ రావు కస్టోడియల్ పొడిగింపు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 19 :**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరోవారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. గురువారం ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే.



## 41మంది మావోయిస్టుల
# లొంగుబాటు

- డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్
- లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి
- కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు

**హైదరాబాద్,డిసెంబర్19 :**
నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం..

మిగతాద్ది 2 లో



## బాలికతో పెళ్లి.. భర్త, తండ్రికి జీవిత ఖైదు

**హైదరాబాద్:**
బాలికతో పెళ్లి, అత్యాచారం కేసులో రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. బాలిక భర్త, తండ్రికి జీవితఖైదు విధించింది. 2018లో హైదరాబాద్ సరూర్‌నగర్ పరిధిలో 17 ఏళ్ల బాలికకు బలవంతపు పెళ్లి చేశారు. ఈ కేసులో బాలిక భర్త, తండ్రికి జీవిత ఖైదుతో పాటు, రూ.75 వేల చొప్పున కోర్టు జరిమానా విధించింది. బాధితురాలికి రూ.15 లక్షల పరిహారం అందించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.




## తెలంగాణలో పీఏసీఎస్‌లు, డీసీసీబీల పాలక వర్గాలు రద్దు

**హైదరాబాద్:**
రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు, వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల పాలక వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది.

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

- ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి
- గులాబీ జెండాను హత్తుకున్న ప్రజలు
- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కేటీఆర్..

**రాజన్నసిరిసిల్ల,డిసెంబర్19 :**
పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు.



## ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో కలపండి

మొదటి పేజీ తరువాయి

జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు. మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యేలతో జనసేనాని ముఖాముఖి

మొదటి పేజీ తరువాయి

అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం, కార్యకర్తలతో సమన్వయం వంటి అంశాలపై కూడా డిప్యూటీ సీఎం ఎమ్మెల్యేల నుంచి వివరాలు సేకరించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా చేరేలా ఎమ్మెల్యేలు కృషి చేయాలని సూచించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీ కృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్‌లతో పవన్ కల్యాణ్ వన్ టూ వన్ సమావేశాలు

నిర్వహించారు. ఈ సమావేశాల ద్వారా ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి, పాలనలో వేగం పెంచడం, ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## ఆస్ట్రేలియాలో ఉగ్రదాడికి.. హైదరాబాద్‌కు సంబంధం లేదు

మొదటి పేజీ తరువాయి

అస్ట్రేలియాలోనే యురోపియన్ యువతిని పెళ్లి చేసుకున్న తర్వాత 1998లో భార్యతో పాటు ఒకసారి హైదరాబాద్‌కు వచ్చినట్లు తెలిపారు. 2004లో, 2009 ఫిబ్రవరిలో మరోసారి వచ్చాడన్నారు. 2011 జూన్‌లో, 2016లో ప్రాపర్టీ సెటిల్‌మెంట్ కోసం వచ్చాడని చెప్పారు. 2022లో చివరి సారిగా తల్లి, సోదరిని చూడటం కోసం వచ్చాడని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. బోండీ బీచ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 16 మంది మ ృతి చెందిన విషయం తెలిసిందే.

## ఫోన్ ట్యాపింగ్ కేసు

మొదటి పేజీ తరువాయి

అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు

చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ అంబరి కిషోర్ ఝా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

## అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్,ఎస్పీలు

మొదటి పేజీ తరువాయి

శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీలను పీఎం అభినందించారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

## తెలంగాణలో పీఏసీఎస్‌లు, డీసీసీబీల పాలక వర్గాలు రద్దు

మొదటి పేజీ తరువాయి

టెస్కాబ్, డీసీసీబీలు, పీఏసీఎస్‌లకు అధికారులను ఇన్‌ఛార్జిలుగా నియమించేలా సహకార శాఖ ఉత్తర్వులు జారీ రేసింది. రాష్ట్రంలోని 904 పీఏసీఎస్‌లు, 9 డీసీసీబీలతో పాట టెస్కాబ్ పాలక మండళ్ల పదవీకాలం ఫిబ్రవరిలో ముగిసింది. గత పాలకవర్గాలనే పర్సన్ ఇంచార్జి మేనేజింగ్ కమిటీలుగా 6 నెలల పాటు కొనసాగిస్తూ ఫిబ్రవరి 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత నిరవధికంగా పొడిగిస్తూ ఆగస్టు 14న ఉత్తర్వులు జారీ చేసింది. ఆ జీవోను రద్దు చేస్తూ పీఏసీఎస్, డీసీసీబీలు, టెస్కాబ్‌కు అధికారులను ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త జిల్లాలకు అనుగుణంగా డీసీసీబీలు, కొత్త మండలాల ప్రకారం పీఏసీఎస్‌లను పునర్వ్యవస్థీకరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి

లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీనపడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతోమంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు. మావోయిస్టుల వద్ద నుంచి 24 తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు సెంట్రల్ విజన్ కమాండర్లు ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. తెలంగాణ పోలీసుల మేజర్ ఆపరేషన్ సక్సెస్ తో మావోయిస్ట్ పార్టీ కి మరో ఎదురు దెబ్బ తగిలిన్లటైంది.

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఫ్లలెప్లలెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

## రాష్ట్ర అభివృద్ధితో జగన్‌కు ఎదురుదెబ్బలు
## పిపిపి విధానంపై కోటి సంతకాల పేర డ్రామా

**- కూటమి ఎంపిలో సిఎం చంద్రబాబు వ్యాఖ్య**

రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో జగన్ కి ఎదురుదెబ్బలే ఎక్కువగా తగులుతున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. రాష్ట్రానికి చెందిన కూటమి ఎంపీలతో సమావేశమయ్యారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో సుమారు 40 నిమిషాల పాటు వివిధ అంశాలపై వారితో మాట్లాడారు. ఒక్క వైద్య కళాశాలల పీపీపీ వ్యవహారం మాత్రమే వైకాపాకు దొరికింది. ఆ విషయంలో కూడా ప్రజలు వాళ్లకి అవకాశం ఇవ్వలేదు. కోటి సంతకాల పేరుతో డ్రామా చేయాలని జగన్ చూశారు. కానీ.. అది కూడా ఫెయిల్ అయ్యింది. దిల్లీ స్థాయిలోనూ పీపీపీ విధానంపై ఎంపీలు అధ్యయనం చేయాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం దిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో పీపీపీ పద్ధతిలో ఆస్పత్రులు నడుస్తున్న విషయాన్ని పలువురు ఎంపీలు సీఎంకు వివరించారు. మనకు గుర్తింపు పెరుగుతున్న కొద్దీ బాధ్యత ఎక్కువ అవుతుందని చంద్రబాబు అన్నారు. మరింత బాధ్యతతో పనిచేయాల్సిన అవసరముందని చెప్పారు.ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడుపుతున్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులు, పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కూటమి ఎంపీలతోనూ సీఎం సమావేశమయ్యారు. కూటమి ఎంపీలకు ఏపీ సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాల విషయంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఎక్కువ ఎదురుదెబ్బలే తగులుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇంకా బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎంపీల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## ఐటి ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా

**- రాయదుర్గలో భారీగా గంజాయి స్వాధీనం**

రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా నగరంలోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ (ఓజీఓం) డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కన్యూమర్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పరిమితికి మించి ఇసుక తరలింపు

ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను జిల్లా సాండ్ టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జరిగిన ఈ తనిఖీల వివరాలను టాస్క్ ఫోర్స్ ఎస్పై కే. ఆంజనేయులు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఇసుక ర్యాంపు నుండి బయలుదేరిన మూడు లారీలు, సీతానగరం మండలం రఘుదేవపురం ర్యాంపు మీదుగా వెళ్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు బొబ్బిల్లంక వద్ద అడ్డుకున్నారు. ఈ లారీలలో సుమారు 60 టన్నుల కంటే ఎక్కువ ఇసుక ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనల ప్రకారం ఇది తీవ్ర ఉల్లంఘన కావడంతో లారీలను అదుపులోకి తీసుకుని సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 43, 49 ప్రకారం ఇసుక రవాణాలో కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఇసుక తవ్వకాలు, నిల్వ, రవాణాపై స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశిస్తురది. రవాణా సమయంలో లారీ సామర్థ్యాన్ని బట్టి నిర్దేశరచిన పరిమితిలోనే లోడు ఉండాలి. అక్రమ రవాణా, నిబంధనల ఉల్లంఘన జరిగినప్పుడు విధించాల్సిన జరిమానాలు, వాహనాల సీజింగ్, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక లోడు వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉంటుందని, అందుకే ఈ జీవోల ప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నామని ఎస్పై స్పష్టం చేశారు.

## వికారాబాద్ జిల్లాలో దారుణం

**- కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు**
**- ప్రేమించి పెళ్లి చేసుకుని కట్నం కోసం వేధింపులు**
**- దుడ్డుకర్రతో కొట్టి చంపిన దుండగుడు**

వికారాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. ప్రేమించి పెళ్లాడిన వాడే ఆమె పాలిట కాలయముడయ్యాడు. పెళ్లయినప్పటి నుంచి అదనపు కట్నం కోసం చిత్రవధలకు గురిచేశాడు. చివరకు విచక్షణారహితంగా కొట్టి చంపేశాడు. ఈ దారుణ ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. తాజాగా ఈ కిరాతకానికి సంబంధించిన వీడియో బయటకొచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన పరమేశ్, అనూష (22) ప్రేమించుకున్నారు. పరమేశ్ పట్టుబట్టడంతో అతని తల్లిదండ్రులకు ఇష్టం లేకపోయినా సరే, 8 నెలల క్రితం పెళ్లి జరిపించారు. ప్రేమించి పెళ్లాడిన వ్యక్తితో సంతోషంగా గడపొచ్చని భర్తతో మెట్టింటికి అడుగుపెట్టిన

అనూషకు నిరాశే ఎదురైంది. అత్తమామలతో పాటు భర్త నుంచి వరకట్న వేధింపులు మొదలయ్యాయి. కొద్దిరోజులుగా కట్నం కోసం వారు వేధింపులకు గురిచేశారు. వారం రోజుల క్రితం విచక్షణారహితంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన అనూష తల్లి, సోదరుడి వరసయ్యే వ్యక్తి వచ్చి ఆమెను పుట్టింటికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. అయితే అనూషను మంచిగా చూసుకుంటానని చెప్పిన పరమేశ్.. గురువారం నాడు ఆమెను తీసుకుని ఇంటికి వెళ్లాడు. ఆ తర్వాత మరోసారి అనూషతో గొడవపడ్డాడు. ఆమెను తీవ్రంగా కొట్టాడు. దీంతో అనూష అపస్మారక స్థితిలోకి చేరుకుంది. ఇది గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అనూష మృతిచెందింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అనూషను పరమేశ్ ఇంటి బయట విచక్షణారహితంగా కొట్టడం అక్కడే సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

## కొల్లాపూర్ సరిహద్దుల్లో పులి సంచారం
## పాదముద్రలు గుర్తించిన అటవీ అధికారులు


**అప్రమత్తంగా ఉండాలని గ్రామంలో చాటింపు**

కొల్లాపూర్ రేంజ్ సోమశిల సెక్షన్ సరిహద్దు గ్రామాలలోని ఎంగంపల్లి తండా గ్రామ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. సమాచారం అందిన వెంటనే జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు డీఎఫ్వో, ఎఫ్‌డీవో, ఎఫ్ఆర్వో ఆదేశాల మేరకు కొల్లాపూర్ అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఎంగంపల్లి తండా గ్రామ పరిసర ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా పరిశీలనలు చేపట్టారు. ఈ పరిశీలన సమయంలో పొలాల్లో కనిపించిన పాదముద్రలు, ఇతర ఆనవాళ్లను సాంకేతికంగా పరిశీలించిన అనంతరం అవి పెద్దపులికి చెందిన జాడలేనని అటవీ శాఖ అధికారులు కాశన్న, ముజీబ్ ఘోరి నిర్ధారించారు. ఎంగంపల్లి తండాతో పాటు అటవీ సరిహద్దు గ్రామ సర్పంచ్ గోపి నాయక్ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని చాటింపు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఒంటరిగా వెళ్లవద్దని, చిన్న పిల్లలను అటవీ ప్రాంతాల వైపు పంపవద్దని, గొర్లు, పశువులను కాపాడే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులి కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా పంట పొలాల్లో ఉచ్చులు గాని, కరెంట్ గాని పెడితే అటవీ చట్టం 1972 ప్రకారం 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుం దని తెలిపారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్ అధికారి మక్దూం హుస్సేన్ స్పష్టం చేశారు.

## అస్మిత లీగ్ పోటీల విజేతలకు
## - బహుమతులు మెడల్స్ సర్టిఫికేట్స్ ప్రధానం

గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి





JAGITYAL DISTRICT ATHLETIC ASSOCIATION

CIRCULAR

కీ॥శే॥లు గజెల్లి బుచ్చిరాజం మాజీ సర్పంచ్ గారి స్మారకార్థం
గ్రా॥ ఊటుపల్లి, కథలాపూర్ మండలం.
జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ (రోడ్ రేస్) అథ్లెటిక్స్ పోటీలు.

Copy to: District Eduction Officer, Jagtial
District Youth & Sports Dept. Jagtial

Elati Mutthaiah Reddy
General Secretary

ఇటీవల జరిగిన అస్మిత లీగ్ పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి, పాల్గొన్న క్రీడాకారులకు, బాలికలకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ అందించబడుతాయని జగిత్యాల జిల్లా అట్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఏలేటి ముత్యం రెడ్డి తెలిపారు.
రేపు, అనగా డిసెంబర్ 21 ఆదివారం రోజున కథలాపూర్ మండలంలోని ఊటుపల్లి గ్రామంలో అందరూ తప్పకుండా రావాల్సిందిగా కోరుచున్నామని నిర్వాహకులు తెలిపారు.
గెలుపొందిన క్రీడాకారులకు మరిపల్లి కార్తీక్ గారు,B కొమురయ్య గారు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తారు.
తప్పనిసరి ఆరోజు ఉదయం 8 గంటల వరకు రావలసిందిగా కోరుచున్నామని, ఈ విషయాన్ని క్రీడా కారులు, ఉపాధ్యాయులు గమనించవలసిందిగా కోరారు.

# రేగొండ లో కోతుల దాడి
# - ఇద్దరికి గాయాలు

**పతి, కరపత్రం, భూపాలపల్లి ప్రతినిధి**
రేగొండ మండల కేంద్రంలోని ఎస్సీ మాల కాలనీలో ఇద్దరు మహిళలు సాధనపెల్లి లక్ష్మి, గుండాల ఐలమ్మ లపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఎన్నికల సమయంలో కోతులను తరిమికొడతానని హామీ ఇచ్చిన సర్పంచ్, గెలిచిన వారం రోజులు గడిచినా మాట నిలబెట్టుకోకుండా కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ఓట్లతో గెలిచి, ఇచ్చిన మాట తప్పి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారని వారు విమర్శిస్తున్నారు.





## ఎల్లుండి నుంచి అకౌంట్లలోకి బోనస్ డబ్బులు

**పతి, కరపత్రం, భూపాలపల్లి ప్రతినిధి**
రాష్ట్రంలో వరి సన్నాలు సాగు చేసిన రైతులకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 24 లక్షల మంది రైతులకు బోనస్ చెల్లించేందుకు రూ.649 కోట్ల నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. దీంతో సోమవారం నుంచి చెల్లింపులు మొదలవుతాయని అధికారులు తెలిపారు. సన్నాలకు క్వింటాకు రూ.500 చొప్పున అదనంగా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.



# కీసర అటవీప్రాంతంలో
# మహిళ అస్థిపంజరం లభ్యం



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
కీసర అటవీప్రాంతంలో మహిళ అస్థిపంజరం లభ్యం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాయిపల్లి మల్లన ఆలయం సమీప అటవీప్రాంతంలో గుర్తు తెలియని మహిళ అస్థిపంజరం లభ్యమైంది. కీసర ఇన్స్పెక్టర్ ఆంజనేయులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందినది మహిళ అని, సంఘటన జరిగి రెండు మూడు నెలలు అయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీం రంగంలోకి దిగింది. కీసర పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇటీవల మహిళల మిస్సింగ్ కేసులపై కీసర సీఐ ఆరా తీస్తున్నారు. ఎవరైనా మహిళలు తప్పిపోయి ఉంటే కీసర పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు.

# శబరిమల బంగారం మాయం కేసు
# ఇడి దర్యాప్తునకు కేసు అప్పగింత

శబరిమల అయ్యప్ప దేవాలయంలోని బంగారు విగ్రహాల దుర్వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయి దర్యాప్తు చేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు కొల్లాం విజిలెన్స్ కోర్టు అనుమతిచ్చింది. సంచలనం రేపిన శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసం కేసుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం దర్యాప్తు చేస్తోంది.

# అంబరాన్ని అంటిన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఇమ్మెన్స్ (పాఠశాల వార్షికోత్సవ వేడుకలు)

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 19**
పమేలా సత్పతి కరీంనగర్ జిల్లా కలెక్టర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఆకాశమే హద్దుగా ఇమ్మెన్స్ పేరుతో నిర్వహించినటువంటి వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించి విద్యార్థులందరికీ శుభాభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చక్కటి ప్రణాళికలను రూపొందించి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ చదువులో రాణించి ఉత్తమ స్థానాలలో స్థిరపడాలని , తల్లిదండ్రుల ఆశాయలకు అనుగుణంగా కృషి చేయాలని సూచించారు.

చిన్నతనం నుండి చదువు పట్ల మక్కువ పెంచుకొని సమాజంలో ఏదో ఒక అద్భుతమైన స్థానంలో స్థిరపడాలని కోరికను దృఢపరుచుకొని నేడు మన కరీంనగర్ జిల్లాకు కలెక్టర్ గా వ్యవహరిస్తున్నాని చెప్పారు. తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క కార్యకలాపాలను పరిశీలించాలని , తగిన సందర్భాలలో సలహాలు ఇవ్వాలని చెప్పారు.

భారతదేశంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ఈ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు విద్యతో పాటు పలు నైతిక విలువలను పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై నరేందర్ రెడ్డి





చేస్తున్నటువంటి కృషి చాలా స్ఫూర్తిదాయకమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అల్ఫోర్స్ విద్యా సంస్థలు ముందంజలో నిలుస్తున్నాయని కొనియాడారు.

విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సాధన చేయడమే కాకుండా వాటిలో పట్టు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు తల్లిదండ్రులు ఏర్పరిచిన లక్ష్యాలను సాధించాలని కోరారు.

సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళికల రూపొందించుకొని లక్ష్యం వైపు పయనించాలని చెప్పారు .ఇటీవల కాలంలో మన దేశంలోనే పలు ప్రాంతాల్లో సందర్శించిన ఫుట్బాల్ దిగజం మెస్సిలాంటి క్రేజీ ను సంపాదించుకోవాలని ఉదాహరణ చెప్పారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి మీకు గొప్ప స్ఫూర్తి , మార్గదర్శకమని ప్రశంసించారు. నేటి కాలంలో విద్యార్థులకు నైతిక విలువల చాలా అవసరమని , వాటి ద్వారానే విద్యార్థులకు ఖ్యాతి వస్తుందని చెప్పారు. విద్యాసంస్థల ఆరంభం నాటి నుండి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విజయం సాధించే విధంగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. విద్యా సంస్థల అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి , ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు మన దేశ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయి.

జిల్లా కలెక్టర్ బయోపిక్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది మార్గదర్శకంగా కొనసాగింది. పలు నృత్యాలు శివతాండవం, శ్రీకృష్ణుని మాయాలీలలు, , మహిషాసురమర్ధిని మహత్యం, మరాఠా రాజు శివాజీ జీవిత చరిత్ర, స్వాతంత్ర ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన తనాజీ, అపూర్వమైన కథక్ రామలీల, హనుమాన్ చాలీసా విశిష్టత, చారిత్రాత్మక ఆపరేషన్ సింధూర్, పల్లె వాతావరణం తలపించిన పల్లె అందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.
వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ పరీక్షల్లో , క్రీడల పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు శుభాకాంక్షలు తెలియజేశారు.

అత్యంత వేడుకగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# నైపుణ్యంలేని కూలీలను విస్మరిస్తున్న బిజెపి ప్రభుత్వం

**-జోగిపేట మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు**

**కరపత్రం ప్రతినిధి అందోలు**
నైపుణ్యంలేని కూలీలను బిజెపి ప్రభుత్వం విస్మరిస్తుందని జోగిపేట మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు అన్నారు. ఆయన జోగిపేటలో మాట్లాడుతూ యూపీఐ గవర్నమెంట్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నేషనల్ రూలర్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ లో నుండి మహాత్మా గాంధీ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ ప్రారంభించడం జరిగింది. మారుమూల ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాల వరకు నైపుణ్యంలేని కూలి పని చేసుకునే వారికి కనీసం వందరోజుల పని కల్పించాలనే సదుద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 2005లో అనంతపూర్ జిల్లాలో ప్రారంభించడం జరిగింది. యూపీఐ గవర్నమెంట్ ఉన్నన్ని రోజులు ఎంతో ప్రతిష్టాత్మకంగా కూలి పని చేసుకుని ప్రతి గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు కనీసం వంద రోజులు పని కల్పించి వారి జీవనోపాధికి ఎంతో తోడ్పడిన ఈ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఎన్ఆర్ఈజీఎస్ వచ్చే నిధులను దారి మరణించాలని విశ్వ ప్రయత్నాలు బీజేపీ ప్రభుత్వం చేస్తుందని, గత పది సంవత్సరాల నుండి కనీసం సగటున 30 రోజుల పని కల్పించడంలో కూడా బిజెపి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అంతే కాకుండా ఇప్పుడు మొత్తానికి ఈ ఎన్ఆర్ఈజీఎస్ ని తీసేసే ప్రయత్నంలో బిజెపి ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ఇకనైనా ఈ బీజేపీ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకొని నైపుణ్యంలేని గ్రామీణ ప్రాంతాల్లో నివసించే కూలీలకి పని కల్పించి వారి ఉపాధికి మేలు వేయాల్సిందిగా డిమాండ్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నానన్నారు.



## బడుగుల లీడర్ కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్..

**-స్వాతంత్ర్య సమరయోధుడు,పాత్రికేయుడు,రచయిత, విద్యావేత్త బహుముఖ ప్రజ్ఞాశీలి**
**-ఆ మహనీయుడి కృషితోనే హైదరాబాద్ మాస్టర్ ప్లాన్ ఏర్పడింది**
**-ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం..**
**-నీలం మధు ముదిరాజ్**

**కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి**
కొరవి కృష్ణస్వామి ముదిరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగర మేయర్ గా పని చేసి ముందుచూపుతో ఆయన చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొర్వి కృష్ణస్వామి అని, ఆయన ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, రచయిత, పాత్రికేయడు, విద్యావేత్త, బహుముఖ ప్రజ్ఞాశీలి అని గుర్తు చేశారు. బహుజనుల పక్షాన ఉండి కృష్ణస్వామి ముదిరాజ్ వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను, ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు.





# బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు
# దైవదూషణ పేరుతో హిందే యువకుడి దారుణ హత్య

**- సంతాపంతో సరిపెట్టిన అధ్యక్షుడు యూనస్**
బంగ్లాలో హిందూ వ్యతిరేక ఆందోళనలు మరోమారు ఉధృతం అయ్యాయి. ఈ క్రమంలో ఓ హిందూ వ్యక్తిని దుండగులు దారుణంగా చంపారు. ముఖ్యంగా, రాడికల్ శక్తులు హిందువులను టా÷-గ్గం÷ట్ చేస్తూ దాడులకు పాల్పడుతున్నారు. ఇదిలా ఉంటే, మైమన్‌సింగ్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిని 'దైవ దూషణ' చేశాడనే ఆరోపణలో కొట్టి చంపడం సంచలనంగా మారింది. బాధితుడిని 30 ఏళ్ల దీపు చంద్ర దాస్‌గా గుర్తించారు. గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో అతడిపై దాడి జరిగింది. అయితే, ఈ హింసపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. మైమెన్సింగ్‌లో ఒక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. న్యూ బంగ్లాదేశ్‌లో ఈ రకమైన హింసకు చోటు లేదు. ఈ క్రూరమైన నేరంలో పాల్గొన్న ఎవరినీ వదలబోము అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని తీవ్రవాద గ్రూపులు నిర్వహిస్తున్న హింస పట్ల అప్రమత్తంగా ఉండాలని తాత్కిలిక ప్రభుత్వం ప్రజలను కోరింది. హింస, భయం, దహనం, విధ్వంసం వంటి చర్యలను ఖండిస్తున్నట్లు పేర్కొంది. బంగ్లాదేశ్ కీలకమైన సమయంలో చారిత్రాత్మక ప్రజాస్వామ్య పరివర్తన గుండా వెళ్తోందని, గందరగోళాన్ని సృష్టించే ప్రయత్నాలను సృష్టించి దేశం అశాంతి వైపు ప్రయణించడాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. షేక్ హసీనా అవామీ లీగ్ ప్రభుత్వాన్ని కూల్చివేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత వ్యతిరేకిగా పేరుగాంచిన విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదిని కొన్ని రోజుల క్రితం ఢాకాలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి వెళ్లారు. ఆయన తీవ్ర గాయాలపాలై చికిత్స తీసుకుంటూ మరణించాడు. మరోవైపు, రాడికల్ శక్తులు బంగ్లాలోని మీడియా సంస్థలైన ది డైలీ స్టార్, ప్రొథోమ్ అలోలపై దాడులు జరిగాయి. ఈ సమయంలో ప్రభుత్వం మాట్లాడుతూ.. తాము జర్నలిస్టులతో ఉన్నామని, ఉగ్రవాదం, హింసకు తీవ్రంగా క్షమాపణలు చెబుతున్నామని పేర్కొంది.

# ఆపరేషన్ మధ్యలో ఆపివేత
# - మెడిసిటి ఆసుపత్రి లీల
# - బంధువుల ఆందోళన

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్: ఆసుపత్రిలో మహిళ ఆపరేషన్ మధ్యలో ఆపివేత.. బంధువుల ఆందోళన మేడ్చల్ పీఎస్ పరిధిలోని ఘన్ పూర్ మెడిసిటీ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన మహిళను ఆపరేషన్ చేసి మధ్యలో వదిలేసిన సంఘటన చోటుచేసుకుంది. అలియాబాద్ గ్రామానికి చెందిన పుష్పలత అనే మహిళ హెర్నియా సమస్యతో నాలుగు రోజుల క్రితం ఆసుపత్రిలో చేరారు. పరీక్షల అనంతరం శస్త్రచికిత్స చేస్తామని చెప్పిన వైద్యులు, ఆపరేషన్ మధ్యలోనే ఆపివేసి, సరైన పరికరాలు లేవని చేతులెత్తేశారు. నిన్నటి నుంచి సర్జరీ మధ్యలోనే ఆపివేసి, పేషెంట్‌ను వేరే ఆసుపత్రికి తరలించమని సూచించారు. దీనితో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు.



# ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించేలా సిద్ధంగా ఉండాలి

» జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్

**మంచిర్యాల జిల్లా డిసెంబర్ 19 కరపత్రం ప్రతినిధి**

ప్రకృతి విపత్తుల సమయంలో తక్షణమే స్పందించి ప్రజారక్షణ చర్యలు చేపట్టేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారి సుధీర్ బాల్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, నీటిపారుదల, పశుసంవర్ధక, పోలీస్, వ్యవసాయ, అగ్నిమాపక, రహదారులు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య ఇతర అధికారులతో రక్షణ చర్యల ప్రణాళిక రూపకల్పన పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ








అధికారి మాట్లాడుతూ, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ సంయుక్తంగా అన్ని శాఖల సమన్వయంతో పరిశ్రమలలో అగ్ని ప్రమాదాల నివారణ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజా రక్షణ పై చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల సమయంలో వరదలు సంభవించినప్పుడు జాతీయ, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో వరద ప్రభావిత ప్రాంతాలలో ఆర్మీ సిబ్బంది వినియోగంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రమాద సమయంలో ప్రజలకు చేయవలసిన ప్రమాద హెచ్చరికలు, ప్రజా అవగాహన కొరకు చేపట్టవలసిన చర్యలు తెలుసుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్(సిఏపి) వ్యవస్థ, అత్యవసర నిర్వహణ కేంద్రాలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, విపత్తుల సమయంలో వినియోగించుకుని చేపట్టవలసిన ప్రజా రక్షణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. వర్షాల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీచేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సెంట్రల్ వాటర్ కమిషన్, నేషనల్ డేటా బేస్ ఫర్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ ద్వారా వివరాలు తీసుకొని రక్షణ చర్యల దిశగా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని విపత్తు ప్రభావిత ప్రాంతాలను తక్షణమే గుర్తించాలని, క్రమబద్ధమైన నిర్వహణ ప్రక్రియ కలిగి ఉండాలని తెలిపారు. పునరావాస కేంద్రాలలో కనీసం 10 రోజులు ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖలు తమ పరిధిలో చేపట్టవలసిన రక్షణ చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండి విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డిసెంబర్ 22వ తేదీన అన్ని జిల్లాలలో మాక్ డ్రిల్ నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని చెన్నూరు మండల తహశీల్దార్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల రక్షణ దిశగా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, పునరావస కేంద్రాలకు తరలించి వారికి అవసరమైన ఆహారం, వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని, కేంద్ర, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థల సమన్వయంతో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో ఎఫ్‌సీసీఐ అంతర్జాతీయ కాన్ఫరెన్స్

– ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ
– నెదర్లాండ్స్ ఎన్ఆర్ఐలకు తెలంగాణలో పెట్టుబడులు పిలుపు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19 కరపత్రం ప్రతినిధి**

ఢిల్లీలోని ఇండియన్ హాబిటాట్ సెంటర్‌లో నెదర్లాండ్స్‌లో స్థాపితమైన ఫౌండేషన్ ఫర్ క్రిటికల్ ఛాయిసెస్ ఫర్ ఇండియా (ఎఫ్ సిసిసిఐ) ఆధ్వర్యంలో రెండు రోజులు జరగనున్న అంతర్జాతీయ కాన్ఫరెన్స్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ కాన్ఫరెన్స్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన పెద్ద సంఖ్యలో భారత దయస్పోరా పాల్గొనగా, ఇండియా డయస్పోరా: డెడికేటెడ్ టు ది ప్రోగ్రెస్ ఆఫ్ ఇండియా అనే అంశంపై జరిగిన సమావేశంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రసంగించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, భవిష్యత్ పెట్టుబడుల రంగంలో భారత్‌దేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక, వాణిజ్య, నూతన




సాంకేతిక రంగాల్లో పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. వికసిత్ భారత్ – 2047 రోడ్‌మ్యాప్ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని, ఈ దిశగా తెలంగాణ రైజింగ్ సమ్మిట్ ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నెదర్లాండ్స్, భారత్ మధ్య బంధాలు విడదీయలేనివని అన్నారు. అ ప్రాంతంలో పారిశ్రామిక విప్లవాన్ని సృష్టిస్తున్న ఎఫ్‌సీసీఐ సభ్యుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఎఫ్‌సీసీఐ ద్వారా దేశ అభివృద్ధికి, దేశ రుణాన్ని తగ్గించే దిశగా చేపడుతున్న కార్యక్రమాలు గర్వకారణమన్నారు దేశంలో కాలుష్యం, పర్యావరణ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో పర్యావరణహిత ఉత్పత్తులకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ సంస్థ పర్యావరణ హితమైన బిల్డింగ్ మెటీరియల్, రూఫ్ సొల్యూషన్స్, సోలార్ రంగంలో అద్భుతాలు సృష్టిస్తోందని, సోలార్ టైల్స్ కు యూఎస్ పేటెంట్ లభించటం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణను ఎఫ్‌సీసీఐ అధ్యక్షులు అడ్వకేట్ జస్బీర్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మెమెంటోతో సత్కరించారు. ఎఫ్‌సీసీఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమోద్ అగర్వాల్ మాట్లాడుతూ, ఎఫ్‌సీసీఐ ఏర్పాటు చేసి 45 సంవత్సరాలు పూర్తవుతుండగా, ఈ ఏడాదితో భారత్, నెదర్లాండ్స్ స్నేహానికి 75 ఏళ్లు పూర్తవుతున్నాయని తెలిపారు. భారత సంతతి వారిగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే లక్ష్యంతోనే ఈ కాన్ఫరెన్స్ నిర్వహించామని అన్నారు. పెట్టుబడుల పరంగా భారత్, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం ప్రధాన గమ్యస్థానంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొని, రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి విధానాలను వివరించారు. అలాగే పర్యావరణ హితంగా విశాఖ సంస్థ తీసుకువచ్చిన ఉత్పత్తులు అద్భుతమని ప్రశంసించారు. ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సముద్రాల సాయి కిరణ్ మాట్లాడుతూ, తెలంగాణ బిడ్డగా ఎఫ్‌సీసీఐలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని, నెదర్లాండ్స్‌లో పారిశ్రామికవేత్తగా కొనసాగుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా ఎదుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారత్, నెదర్లాండ్స్ మధ్య ఆర్థిక, పారిశ్రామిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

**కొంత సమాచారం. గత విలేకరుల సమావేశంలో తెలంగాణ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి తెలంగాణలో మావోయిస్టుల ఉనికికి సంబంధించిన పరిస్థితిని స్పష్టంగా తెలియజేశారు.**

ప్రస్తుతం తెలంగాణలో కేవలం 59 మంది మావోయిస్టులు మాత్రమే చురుకుగా ఉన్నారని ఆయన చెప్పారు. వీరిలో గణపతి, దేవజీ, మల్లా రాజిరెడ్డి, పాక హనుమంతు మరియు పసునూరి నరహరి ఉన్నారు.

మిగిలిన 10 మంది క్యాడర్లు తెలంగాణ రాష్ట్ర కమిటీలో మరియు చుట్టుపక్కల ప్రాంతాలలో చురుకుగా ఉన్నారు. బడే చొక్కారావు తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా ఉన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఈ క్రింది విధంగా ఉన్నారు:

**గంకిడి సత్యనారాయణ రెడ్డి,**


కంకనాల రాజిరెడ్డి, ముప్పిడి సంబయ్య, గిరెడ్డి పవన్ ఆనంద్ రెడ్డి, జోడే రత్నబాయి అలియాస్ సుజాత, లోకేటి చందర్, శేఖర్ అలియాస్ మంతు, మేడ్ బై మనోజ్, కర్ర వెంకట రెడ్డి, సుమారు 40 మంది మావోయిస్టు క్యాడర్లు శుక్రవారం నాడు తెలంగాణ డీజీపీ ముందు లొంగిపోనున్నారని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వర్గాల సమాచారం ప్రకారం, వారిలో ముగ్గురు అగ్ర నాయకులు ఉన్నారు.

తెలంగాణ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఈ మధ్యాహ్నం విలేకరుల సమావేశం ద్వారా మీడియాను ఉద్దేశించి ప్రసంగించి, ఈ విషయమై పూర్తి సమాచారం అందిస్తారు.

## యూకేలో పీజీ చదువులకు ఉపకార వేతనాలు

**కరపత్రం ప్రతినిధి ఇంటర్నెట్ డెస్క్ డిసెంబర్ 19, 2025**

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే భారతీయ విద్యార్థులకు బ్రిటిష్ కౌన్సిల్ శుభవార్త చెప్పింది. యూకే ప్రభుత్వం, గ్రేట్ బ్రిటన్ కాంపైన్ భాగస్వామ్యంతో 'గ్రేట్ స్కాలర్‌షిప్‌లు 2026–27' ప్రకటించింది. దేశం నుంచి 12 మందికి పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్ అందించనుంది.



## 'పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి'



**కరపత్రం ప్రతినిధి హైదరాబాదు ప్రతినిధి డిసెంబర్ 19, 2025**

రాష్ట్రంలో ఉద్యోగులు, పెన్షనర్లకు వెంటనే కొత్త పీఆర్‌సీని ప్రకటించాలని రాష్ట్ర విశ్రాంత గెజిటెడ్ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన రోజునే ప్రయోజనాలు కల్పించాలని కోరింది. గురువారం సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో పెన్షనర్ల దినోత్సవం నిర్వహించారు. ఉద్యోగ ఐకాస ఛైర్మన్ మారం జగదీశ్వర్, పెన్షనర్ల ఐకాస ఛైర్మన్ కె.లక్ష్మయ్యలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్‌నారాయణ, నర్సరాజులు మాట్లాడుతూ... ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం సంఘం క్యాలెండర్‌ను, బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

# రైల్వేకోచ్ ఫ్యాక్టరీ నిర్మాణములోరైతుల ,రైతు కూలీల కు న్యాయం చేయాలి.

– అయోధ్య పురం నిరుద్యోగుల పోరాటానికి దళిత హక్కుల పోరాట సమితి సంపూర్ణ మద్దతు .

**హనుమకొండ డిసెంబర్ 19 కరపత్రం ప్రతినిధి**

కాజీపేట మండలం అయోధ్య పురం గ్రామం ప్రజలు, రైతులు నిరుద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా, హన్మకొండ జిల్లాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా, హన్మకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శిలు సంఫీ ఎలేందర్, రోంటాల దేవా తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ కాజీపేట




మండలం అయోధ్య పురం గ్రామంలో మెట్టు రామలింగేశ్వర స్వామి వారి భూములకు శిస్తు కడుతూ దున్నుకొని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న అయోధ్య పురం గ్రామా రైతులకు రైతు కూలీలకు నిరుద్యోగులకు యువకులకు వెంటనే ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పిస్తూ తక్షణమే రైల్వే ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పష్టమైన ప్రకటన చేయాలని దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తుంది అన్నారు. ముఖ్యంగా అయోధ్య పురం గ్రామంలో మెట్టు రామలింగేశ్వర స్వామి వారి భూములను ఆ గ్రామ ప్రజలు గత కొన్ని సంవత్సరాలుగా ఆ భూములకు శిస్తు కడుతూ దున్నుకొని సాగు చేసుకుంటున్నా భూములను కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు 160 ఎకరాల భూములను రైల్వే ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకోవడం జరిగినది ఆ సందర్భంగా ఆ గ్రామ ప్రజలకు నిరుద్యోగులకు యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి భూములను తీసుకున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే ఉన్నతాధికారులు వెంటనే ఆ గ్రామ ప్రజలకు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాది కల్పిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చెస్తు రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న న్యాయపోరాటానికి మద్దతుగా ఈనెల 21న అయోధ్య పురం గ్రామంలో జరిగే రౌండ్ సమావేశాన్ని జయప్రదం చేయడానికి అన్ని దళిత ప్రజా ఉద్యమాలు రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు భాగస్వాములై ఆ గ్రామ ప్రజలకు అండగా ఉద్యమాన్ని ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆర్కేపీ సిహెచ్పి ని సందర్శించిన సిహెచ్పిఎస్ జిఎం రామ్మూర్తి

**మందమర్రి, డిసెంబర్ 19 కరపత్రం ప్రతినిధి**

ఏరియాలోని ఆర్కేపీ సిహెచ్పి ని శుక్రవారం సిహెచ్పిఎస్ జిఎం రామ్మూర్తి, సిహెచ్పిఎస్ డీజీఎం కరీముల్లా, ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం బాలాజీ భగవతి జా తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిహెచ్పి ప్లాంట్ మొత్తాన్ని తనిఖీ చేసి, గతంలో వారు చేసిన సూచనలను పరిశీలించి, సిహెచ్పి ని ప్రమాదరహితంగా, పర్యావరణానికి ఆహ్లాదంగా ఉంచడంతో పాటు రికార్డులను చక్కగా మెయింటైన్ చేస్తున్నందుకు సిహెచ్పి ఇంచార్జ్ చంద్రమౌళి ని అభినందించారు. ఈ సందర్భంగా సిహెచ్పిఎస్ జిఎం రామ్మూర్తి మాట్లాడుతూ, క్రమశిక్షణతో, సాంకేతికంగా పనిచేయడంలో ఆర్కేపి సిహెచ్పీ కార్మికులు ముందున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్పి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి హరి రామకృష్ణ, నాయకులు సిరాజుద్దీన్, సూపర్వైజర్లు కల్లెపల్లి శ్రీనివాస్, మురళీకృష్ణ, జె శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది నరేంద్ర, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.




# నేడు ఏరియా స్థాయి వెల్ బేబీ షో

**మందమర్రి, డిసెంబర్ 19 కరపత్రం ప్రతినిధి**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఏరియా స్థాయి వెల్ బేబీ షో ను ఏరియాలోని కేకే-డిస్పెన్సరీ లో నిర్వహిస్తున్నట్లు ఏరియా డీజీఎం పర్సనల్ అశోక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఏరియాలోని



సింగరేణి కార్మికుల పిల్లలు 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు ఏరియా స్థాయి వెల్ బేబీ షో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదల్చిన పిల్లలు శనివారం ఉదయం 10 గంటల లోపు పేర్లను కేకే- డిస్పెన్సరీ లో నమోదు చేసుకోవాలని, నమోదు కోసం వయసు ధ్రువీకరణ, వాక్సీన్ కార్డు చూపించాలని, శనివారం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.